ChimataMusic.com

# ఎదుటా నీవే.. ఎదలోన నీవే

**చిత్రం: అభినందన (1988)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఎదుటా నీవే.. ఎదలోన నీవే
ఎదుటా నీవే.. ఎదలోన నీవే
ఎటు చూస్తే.. అటు నీవే.. మరుగైనా కావే
ఎదుటా నీవే.. ఎదలోన నీవే

**చరణం 1:**

మరుపే తెలియని నా హృదయం
తెలిసీ వలచుట తొలి నేరం
అందుకె ఈ గాయం..

మరుపే తెలియని నా హృదయం
తెలిసీ వలచుట తొలి నేరం
అందుకె ఈ గాయం..

గాయాన్నైన మాన నీవు

హృదయాన్నైన వీడి పోవు
కాలం నాకు సాయం రాదు
మరణం నన్ను చేరనీదు
పిచ్చి వాణ్ణి కానీదు.. హహహ ఒహొహొహొ ఉహుహుహుహు

ఎదుటా నీవే.. ఎదలోన నీవే
ఎటు చూస్తె అటు నీవె మరుగైన కావే
ఎదుటా నీవే.. ఎదలోన నీవే

**చరణం 2:**

కలలకు భయపడి పోయాను
నిదురకు దూరం అయ్యాను
వేదన పడ్డాను..

కలలకు భయపడి పోయాను
నిదురకు దూరం అయ్యాను
వేదన పడ్డాను..

స్వప్నాలైతె క్షణికాలేగా
సత్యాలన్ని నరకాలేగా
స్వప్నం సత్యమైతే వింత
సత్యం స్వప్నం అయ్యేదుందా
ప్రేమకింత బలముందా.. హహహ ఒహొహొహొ ఉహుహుహుహు

ఎదుటా నీవే.. ఎదలోన నీవే
ఎటు చూస్తె అటు నీవె మరుగైన కావే